# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 14 ఆగస్టు 2024


వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 16

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు




### తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

గడవును 15 వరకు పొడిగించిన కాళోజీ వర్సిటీ

హైకోర్టులో పిటిషన్ దాఖలు..విచారణ నేటికి వాయిదా




### సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగలలు

15న వైరాలో భారీగా సిఎం రేవంత్ సభ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

## నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు

గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్: రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷-టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమిషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని....కమిషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు .



## 5,000కోట్లతో గురుకులాల అభివృద్ధి

**మెట్‌పల్లి:**అన్ని గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయియిచిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. జగిత్యాలజిల్లా మెట్‌ప్రటల్లి మండలంలోని పెద్దాపూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో ఇటీవల ఇద్దరు విద్యార్థులు గుణాదిత్య, అనిరుధ్ మృతి చెందిన విషయం తెలిసిందే. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆ గురుకులాన్ని సందర్శించారు. ముందుగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇద్దరు చిన్నారుల మృతి సంఘటన ప్రభుత్వాన్ని ఎంతో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. ఎవరూ ఆందోళన చెందొద్దని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2015%-%16 ఆర్థిక సంవత్సరంలో గురుకులాల సొంత భవనాల నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.197కోట్లు కేటాయించిన బీఆర్ఎస్.. ఆ తర్వాత ఏటా తగ్గిస్తూ వస్తూ గతేడాది కేవలం రూ.3కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించిందని, వీటిని ఈ సంవత్సరంలోనే ఖర్చు చేయాలని నిర్ణయించిందని చెప్పారు. నెలకొసారి సందర్శన..గురుకులాల్లో పరిస్థితులను మెరుగుపర్చడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు నెలకోసారి సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఆదేశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. నాణ్యమైన భోజనం అందించేందుకు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచడానికి అధికారులతో కమిటీ వేస్తామని చెప్పారు. ప్రతి గురుకులంలో అత్యవసర మందులు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.




### ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి

కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి




### హైడ్రాకు అవసరమైన సిబ్బంది కేటాయింపు

ఆస్తుల రక్షణ కోసం 259మంది సిబ్బంది

ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

చెరువుల పరిరక్షణపై రంగంలోకి దిగిన రంగనాథ్



## గురుకుల బాట పట్టిన మంత్రులు

**ప్రభుత్వం మొద్దునిద్ర వీడిందన్న కెటిఆర్**

హైదరాబాద్,: రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై పార్టీ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిందని బిఆర్ఎస్ ప్రకటించుకుంది. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ హాస్టళ్ల బాటపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల హాస్టల్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. గురుకుల స్కూళ్ల సమస్యలపై మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 8నెలల్లో కలుషిత ఆహారంతో 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. తాజాగా బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజన వసతి కల్పించాలి. పాఠశాలల్లో వసతులు, సమస్యలను పరిష్కరించాలని కేటీఆర్ కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1000కు పైగా గురుకులాల్లో ప్రాణనష్టం జరగకుండా.. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు డిప్యూటీ సీఎం, ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని కేటీఆర్ ట్వీట్ చేశారు.



## కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయి ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉంటున్న ఈ నేతలిద్దరి కస్టడీని సెప్టెంబర్ 2వరకు పొడిగించింది. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో వీరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎసిబి వలలో రంగారెడ్డి జాయింట్ కలెక్టర్

### లంచం తీసుకుంటుండగా పట్టివేత



**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌రెడ్డి కూడా పట్టుబడ్డారు. ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితా నుంచి భూమి తొలగింపునకు జాయింట్ కలెక్టర్ రూ.8 లక్షల లంచం డిమాండ్ చేశారు. డబ్బును సీనియర్ అసిస్టెంట్ ద్వారా జేసీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి జేసీ, సీనియర్ అసిస్టెంట్‌ను పట్టుకున్నారు. మరోవైపు నాగోల్‌లోని జేసీ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఇంటిలో రూ.16లక్షల నగదు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకునే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ నుంచి తప్పించుకోలేరని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ అన్నారు. జాయింట్ కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. వీరిని పట్టుకోవడానికి ఏసీబీ బృందం సోమవారం రాత్రి ఎంతో చాకచక్యంగా పని చేసిందని కొనియాడారు.

## అదానీ-సెబీ బంధం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు

సెబి చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన

కాంగ్రెస్ పార్టీ నిర్ణయం



# తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

**వరంగల్:** తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపీటెంట్) కోటా కింద 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసింది. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభంకాగా.. 4 నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. ÷ూష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్-3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు.

## సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగలలు



**ఖమ్మం:** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబోతుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు.÷ూజకీయ అసూయతో చేసే విమర్శలను తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. రాజకీయ వేధింపులు అరాచకం తన జీవితంలో లేవన్నారు. రాజకీయ విరోధులైన జలగం

వెంగళరావు, రజబ్ అలీ ఇతర నేతలను వ్యక్తిగతంగా విమర్శ చేయలేదన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని... చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు ఏ పార్టీలో ఉన్నా అభిమానిస్తాం తప్ప వ్యక్తిగత విమర్శలు చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు



**హైదరాబాద్:** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు



**హైదరాబాద్:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 60, సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 53, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 38, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 168 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## అదానీ-సెబీ బంధం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం



**న్యూఢిల్లీ:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమేయంపై ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ ఛైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

**పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం**

**నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్**



**హైదరాబాద్:** బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷-లళైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు




హైదరాబాద్:తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి

రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శు క్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

## హైడ్రాకు అవసరమైన సిబ్బంది కేటాయింపు



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్ కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా రంగనాథ్ ఉన్నారు. 2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ స్టేషన్ ద్వారానే ఎస్వోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్క్ స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్ ప్రొటెక్షన్‌తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించ నున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారన్ని ÷ర్ అయ్యారు.






# ఫలించిన బీడీ కార్మికుల పోరాటం.

**అవినీతి టేకేదార్ తొలగింపుకు టేలిపోన్ యాజమాన్యం అంగీకారం.**
**తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, లేబర్ ఆఫీసర్ సమక్షంలో చర్చలు.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఆగస్టు 13**

తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడి కార్మికులు చేసిన పోరాటం పలిచించింది. మంగళవారం జిల్లా లేబర్ ఆఫీసర్ సమక్షంలో జరిగిన చర్చల్లో అవినీతి టేకేదార్ తొలగింపుకు టేలిపోన్ యాజమాన్యం అంగీకారం తెలిపింది. దోమకొండ మండలం అంచనూర్ గ్రామానికి చెందిన టేలిపోన్ బీడీ కంపనీ కార్మికులు అవినీతి టేకేదార్ నూ తొలగించాలని గత కొద్ది రోజులుగా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా గత సోమవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేపట్టి, కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం అందించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లా లేబర్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు బీడి యాజమాన్యం, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం నాయకుల మధ్య జిల్లా లేబర్ కమీషనర్ సమక్షంలో చర్చలు జరిగాయి. మధ్యాహ్నం 3 నుండి 6 గంటల వరకు లేబర్ కమీషనర్ కార్యాలయం లో చర్చలుజరిగాయి. చర్చల్లో టేలిపోన్ బీడీ కంపెనీ యాజమాన్యం అవినీతి టేకేదార్ తుమ్మ రామస్వామి ని తోలగించి, అతని పేరున ఉన్న లేబర్ లైసెన్స్ రద్దు చేయడానికి ఒప్పుకున్నారు, తక్షణమే అంచనూర్ బీడీ కార్మికులకు ఒక వ్యక్తి ద్వారా అకు తంబకు ఇచ్చి పని ఇస్తామని, ఈ నెల 31 తర్వాత, సెప్టెంబర్ 1నుండి నూతన టేకేదార్ ను కంపెనీ నిర్ణయం మేరకు లేబర్ లైసెన్స్ ఇచ్చి పని కల్పిస్తామని, ఇక నుండి ఈ కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన కంపెనీ, లేబర్ అధికారి దృష్టికి తెస్తే తగు న్యాయం చేస్తామని ప్రకటించారు.



ఈ చర్చల్లో టేలిపోను బీడీ కంపనీ జనరల్ మేనేజర్ రమణ్ బాయి, సూపర్వేజర్ శైలేష్ బాయి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బిఎల్టీయూ) రాష్ట్ర అద్యక్షులు యస్. సిద్దిరాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అంజనేయులు, ఏసీటీయు జిల్లా నాయకులు కమ్మరి సదనందం, బీడీ కార్మికులు గోదావరి, సిద్ధమ్మ, లక్ష్మి, శ్యామల, అనిత, శిరీష, హేమలత, శ్రీకన్య, హంస, లావణ్య, రజిత, దేవిక, తార, సారిక, చంద్రకళ, నర్సింలు, సిద్దిరాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల విజయం: సిద్దిరాములు.**

అవినీతి టేకేదార్ తుమ్మ రామస్వామి తొలగింపు కార్మికుల విజయం అని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బిఎల్టీయూ) రాష్ట్ర అద్యక్షులు యస్. సిద్దిరాములు అన్నారు. కొంతమంది బెదిరింపులకు గురిచేసిన కార్మికులు బెదరకుండా నిలబడటం అభిందనీయమని అన్నారు.

# సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఆగస్టు 13**



సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సిఎంఆర్ డెలివరీ పై సివిల్ సప్లై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దారులు రైస్ మిల్లును నిరంతరం పర్యవేక్షణ చేస్తూ డెలివరీ వేగవంతమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. లక్ష్యానికి అనుగుణంగా డెలివరీ కాకపోతే రైస్ మిల్ యజమానులపై
చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానందం, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్లు కిష్టయ్య, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ లో ర్యాగింగ్ ను అరికట్టాలి.

**- పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్.**



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, ఆగస్టు 13:**

నగరంలోనీ హాస్టల్స్ లో ర్యాగింగ్ ను అరికట్టాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ జిల్లా సంక్షేమ హాస్టల్స్ అధికారులను కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో రాజేశ్వర్ మాట్లాడారు. నగరంలో ఉన్నటువంటి కొన్ని పోస్ట్ మెట్రిక్ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ (%హాపీఎ%) లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను పరిచయం, హాబిట్స్ ప్రదర్శన పేరుతో వికృత చేష్టలు చేస్తునట్టు మా దృష్టికి వచ్చిందని , దీనిని సరి చేయాల్సిన బాధ్యత సంబంధిత హాస్టల్ వార్డెన్స్ పైన ఉందని అన్నారు.
హాస్టల్స్ లో జరిగే వికృత చేష్టలను మార్చకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని,గర్ల్స్ హాస్టల్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, మౌలిక సదుపాయాలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు దేవిక, లహరి, అక్షయ్, రాకేష్, బిందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో ఆట వస్తువులను వినియోగంలోకి తేవాలి.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.**





**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఆగస్టు 13**

పార్కులో ఆట వస్తువులు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కును మంగళవారం ఆయన సందర్శించారు. పార్కులో చెడిపోయిన ఆట వస్తువులను పరిశీలించారు.
బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడులు అమానుషం.
వాటి స్థానంలో కొత్తగా ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. నడక దారిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పార్కులో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పార్కును అహ్లాదకర వాతావరణంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంలకు వేతనాలు చెల్లించాలి.

**- అసిస్టెంట్ కలెక్టర్, డిఎంఓకు వినతిపత్రం.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఆగస్టు 13**

జిల్లాలో అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న 44 మంది ఏఎన్ఎంలకు వెంటనే వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు తమ వేతనాల్లో కట్ అవుతున్న అకౌంట్లో మాత్రం జమ కావడం లేదని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ కు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ, ఈ మధ్య ఏజెన్సీలు మారాడంతో తమకు వేతనాలను ఆలస్యం చేస్తున్నారన్నారు. ఉద్యోగంలో చేరిన సమయంలో శ్రీ మిత్ర ఏజెన్సీ రెండు సంవత్సరాల రెండు నెలలు కొనసాగిందని, ఆ తర్వాత వీరభద్ర ఏజెన్సీ వచ్చిందన్నారు. గత కొన్ని నెలలుగా పిఎఫ్ చేసే జమ చేయడం లేదని, తమ వేతనాల్లో మాత్రం కోత విధిస్తున్నారన్నారు. తమకు ఏప్రిల్, మే, జూన్, జూలై నెల వేతనాలు రావాల్సి ఉందన్నారు. తాము అద్దె ఇంట్లో ఉంటున్నామని, నేల నిండగానే ఇంటి అద్దాలు చెల్లించవలసి ఉంటుందని, నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తాము పస్తులు ఉండవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మిత్ర ఏజెన్సీ ఈఎస్ఐ డబ్బులు బాకీ ఉందని, ఆ ఏజెన్సీ నుండి డబ్బులు కట్టించాలని అధికారులను కోరారు. ప్రతినెల ఐదో తారీకు వరకు తమ వేతనాలు వచ్చేలా ఏజెన్సీ నిర్వాహకులకు తెలపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, నాయకుల కొత్త నరసింహులు, ఏఎన్ఎంలు రజిత, శృతి, భాగ్యలక్ష్మి, సుధారాణి, స్వరూప, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడులు అమానుషం



**ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా. నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 13**

బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడులు అమానుషం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారణకాండనకు నిరసనగా నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు మంగళవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నా దాడులు చరిత్రత్మాకంగా హిందూ మారణాహెూమం కంటే తక్కువ ఏమి కాదని అన్నారు. బంగ్లాదేశ్ లో మానవ హక్కుల సంఘం, ఐన్ ఓ సలీస్ కేంద్ర లెక్కల ప్రకారం 2013 నుండి 2021 వరకు దాదాపు 4వేల దాడులు హిందువులపై జరిగాయాని, 27 జిల్లాలో హిందువుల ఇళ్లపై, వ్యాపారాలపై దాడి చేసి దోచుకున్నారాని అన్నారు. హిందూ మహిళలను హత్యాచారాలు చేసి పైశాచికంగా చిత్రహింసలకు గురి చేసారన్నారు. హిందువులు తమ మతం వారు కాదని అక్కడ ఆసుపత్రులలో వైద్యం నిరకరించినందుకు ఒకే రోజులో 73 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఇస్కాన్ ఆలయం పై దాడి చేసి దేవి, దేవతలతో సహా దహనం చేఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల పైన అనేక దాడులు జరుగుతున్నా ఈ దేశంలో సెక్యూలర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదుష్టకరం అన్నారు. కేవలం హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకునే మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్ధ రాజకీయాల కోసం బంగ్లాదేశ్ అక్రమచొరబాట్లకు కారకులై ఈ దేశ విచ్చిన్నన్ని
కోరుకుంటున్నారని అన్నారు. జమైతే ఇస్లామిక్ ఓ నిషేధిత సంస్థ అని,
వికారాబాద్ లో జరిగిన కార్యకలాపాలకు దాదాపు మూడు కోట్లు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. చైనా, పాకిస్తాన్ కి తొత్తులుగా మారి ఈ దేశాన్ని విచ్చిన్నం చేస్తాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ పెద్దలు, నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో దారుణ ఘటన

**మద్యం మత్తులో భార్యను బైక్ కట్టేసి ఈడ్చుకెళ్లిన భర్త**

జైపూర్: రాజస్థాన్‌లో దారుణం జరిగింది. మద్యం మత్తులో భార్యను బైక్‌కు కట్టేసి.. ఊరంతా లాక్కెళ్లిన ఓ ప్రబుద్ధుడి ఘటన నగౌర్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది.
దీంతో ఆ వ్యక్తిని అరెస్టు చేశారు. నార్సింగపూర్ గ్రామంలో నెల రోజుల క్రితం ఈ ఘటన జరిగినట్లు పాంచౌడి పోలీసు స్టేషన్ ఎస్ఐ సురేంద్ర కుమార్ తెలిపారు. బైక్‌కు భార్య కట్టడానికి ముందు ఆమెను భర్త తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. బైక్‌కు కట్టేసిన తర్వాత ఆమెను లాక్కెళ్లాడు. వీడియో ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆ మహిళ బంధువుల వద్ద ఉంటోంది. ఈ విషయాన్ని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. నిందితుడు మేఘవాల్ తాగుబోతు అని, ఎప్పుడూ భార్యను కొట్టేవాడని సాక్ష్యులు తెలిపారు. ఎవరితోనూ ఆమె మాట్లాడనివ్వకుండా చేసేవాడని గ్రామస్థులు చెప్పారు.








# రిలీజ్‌కు రెడీ అవుతున్న సరిపోదా శనివారం




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నానినటిస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న విడుదల చేస్తున్నారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కాగా ట్రైలర్ టైంను గుర్తు చేస్తూ నాని హంగామా షురూ అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌లో నయా లుక్ ఒకటి షేర్ చేసింది. ఈ లుక్ చూసిన అభిమానులు ట్రైలర్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని తెగ ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఆఫీసులో నాని.. డ్యూటీ లో ప్రియాంకా మోహన్ చాట్‌లో ఉన్న స్టిల్స్ షేర్ చేశారని తెలిసిందే.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీ ఇతర భాషల్లో ÷ూబీసాజీబ ÷ూజీబిబీసటజా టైటిల్‌తో రిలీజ్ కానుంది.

# నా పై వార్తలు రాసే ముందు సంప్రదించరా



డేటింగ్‌పై సోషల్ మీడియా ప్రచారంపై కృతి ఆగ్రహం

తనకంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన రూమర్స్ ఎంతో బాధించాయని నటి కృతిసనన్ అన్నారు. యూకేకు చెందిన కబీర్ బహియాతో కృతి డేటింగ్ చేస్తున్నట్లు ఇటీవల కొన్ని రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఆమె పుట్టినరోజు వేడుకను కబీర్‌తో కలిసి చేసుకున్నారని ఊహాగానాలు వినిపించాయి. వీళ్లిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. 'నా గురించి తప్పుడు సమాచారాన్ని రాసినప్పుడు నాతో పాటు నా కుటుంబం కూడా బాధపడుతుంది. దాని వల్ల వచ్చే పరిణామాలు మేమంతా ఎదుర్కోవాలి. ఎలాంటి వార్తలైనా సోషల్ మీడియా ద్వారా త్వరగా ప్రజల్లోకి వెళ్తాయి. అవి నిజమని భావించి ఎంతోమంది నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. ఈ అబద్ధాల గురించి నిరంతరం స్పందించాలంటే చికాకు వేస్తోంది. అన్నిటికంటే ఇది ఎంతో ఇబ్బందిగా ఉంటుంది. '34 ఏళ్ల కృతి తన కంటే 10 ఏళ్ల చిన్న వ్యక్తితో డేటింగ్ చేస్తోంది' ఈ హెడ్డింగ్ ఎంతో మంది ఉపయోగించారు. ఏ మాత్రం నిజానిజాలు తెలుసుకోకుండా వారి ఇష్టం వచ్చినట్లు రాసేశారు. ఇలా రాయడం ఈరోజుల్లో కామన్ అయిపోయింది. గతంలో సోషల్ మీడియా లేనప్పుడు వార్తపత్రికల్లో వచ్చింది చూసి ప్రజలు ఓ అభిప్రాయానికి వచ్చేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. నెగెటివ్ కామెంట్స్ పెట్టడం ట్రెండ్ అయిపోయింది. వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడం.. అవతలి వారిపై రూమర్స్ క్రియేట్ చేయడం ఒకటి కాదు' అంటూ కృతి అసహనం వ్యక్తం చేశారు.


# కమిటీ కుర్రోళ్ళు నిర్మాతగా నీహారిక సక్సెస్



అభినందనలు తెలుపుతున్న సినీ ప్రముఖులు

నిర్మాతగా వ్యవహరించిన తొలి సినిమా కమిటీ కుర్రోళ్ళుతోనే విజయాన్ని అందుకున్నారు నిహారిక. 16 మంది కొత్త నటీనటులతో 'కమిటీ కుర్రోళ్ళు' ను నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో సినీ సెలబ్రిటీలు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమాను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. 'నిహారిక.. ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు. ఈ విజయానికి నువ్వు అర్హురాలివి. నీ టీమ్‌తో కలిసి నువ్వు పడిన కష్టం.. నీ కృషి, అంకిత భావం నిజంగా స్ఫూర్తిదాయకం. 'కమిటీ కుర్రోళ్ళు'లో భాగమైన అందరికీ అభినందనలు. ముఖ్యంగా ఈ కథకు జీవం పోసిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేక అభినందనలు' అని పేర్కొన్నారు. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి కూడా ఈ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హీరో నానితో పాటు.. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, స్టార్ డైరెక్టర్‌లు నాగ్ అశ్విన్, క్రిష్, సుకుమార్‌లు 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందించారు. నూతన దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలని, కొత్త కథలను ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో నటి నిహారిక దీన్ని నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథతో వంశీ దీనిని రూపొందించారు. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ సినీప్రియుల ఆదరణను సొంతం చేసుకుంది.

# రాజమౌళి అంకిత భావం అందరికీ స్ఫూర్తి



మోడ్రన్ మాస్టర్స్' డాక్యుమెటరీపై రామ్‌చరణ్

దర్శకధీరుడు రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో డాక్యుమెంటరీ రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే అందుబాటులోకి వచ్చిన ఈ డాక్యుమెంటరీ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పటికే దీనిపై పలువురు ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. తాజాగా రామ్ చరణ్ ఈ డాక్యుమెంటరీ పై ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'రాజమౌళికి సినిమాలపై, కథలపై ఉన్న అంకితభావం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుంటుంది. ఈ 'మోడ్రన్ మాస్టర్స్' డాక్యుమెంటరీ ఆయన ఉజ్వల కెరీర్‌కు మనమిచ్చే సరైన గౌరవం' అని పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీలో రాజమౌళి గురించి రామ్ చరణ్ మాట్లాడారు. ఆయన దర్శకత్వంలో 'మగధీర', 'ఆర్ఆర్ఆర్'లలో నటించడంపై తన అనుభవాలను పంచుకున్నారు. సినిమాలంటే రాజమౌళికి ఎంతో గౌరవమన్నారు. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించిన ఈ డాక్యుమెంటరీ 'నెట్‌ఫ్లిక్స్'వేదికగా ఆగస్టు 2నుంచి అందుబాటులోకి వచ్చింది.

# గూగుల్‌ను అడిగితే నా గురించి చెబుతుంది

మీడియా సమావేశంలో షారూఖ్ సరదా వ్యాఖ్యలు

బాలీవుడ్ హీరో షారుక్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా 77వ లోకార్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకొని అందరి దృష్టినీ ఆకర్షించారు. స్విట్జర్లాండ్ వేదికగా ఈ ఈవెంట్ జరిగింది. అక్కడి మీడియాతో మాట్లాడుతూ షారుక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. 'నా గురించి తెలియక పోతే గూగుల్‌ను అడగండి. అది ఏం చెబుతుందో విని నన్ను ప్రశ్నలు అడగండి' అని షారుక్ సరదాగా అన్నారు. ఈ వ్యాఖ్యలపై గూగుల్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. మీరు కింగ్ అనే అర్థం వచ్చేలా కిరీటం ఎమోజీని పోస్ట్ చేసి షారుక్‌ను ట్యాగ్ చేసింది. దీనిపై అభిమానులు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'సినీ పరిశ్రమకు మీరు కింగ్' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. 'మీరు కింగ్ అని గూగుల్‌కు కూడా తెలుసు' అని మరో అభిమాని అన్నారు. ఈ ఈవెంట్‌లో షారుక్ మాట్లాడుతూ.. దక్షిణాది చిత్రపరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. 'సౌత్ ఇండస్ట్రీలో ప్రతిభావంతులైన వారున్నారు. గొప్ప కథలను తెరకెక్కిస్తున్నారు. భారతీయ సినీ రంగంలో గొప్ప సూపర్ స్టార్‌లు చాలా మంది సౌత్ నుంచి వచ్చిన వారే. అక్కడి వారితో కలిసి నేను పనిచేశాను. ఎక్కువ మంది దర్శకులతో కలిసి వర్క్ చేయాలని ఆసక్తిగా ఉన్నాను. ఎందుకంటే సౌత్ ఇండస్ట్రీ ఎప్పుడూ ప్రత్యేకమే. మణిరత్నం దర్శకత్వంలో 'దిల్‌సే'లో నటించాను. ఇంతకు మించి నాకు ఇంకేం కావాలి. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'జవాన్' వంటి చిత్రాలు ఇండియన్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. భారీ బ్జడెట్ చిత్రాలను రూపొందించడంలోనూ దక్షిణాది పరిశ్రమ ముందుంటుంది' అని చెప్పారు. చిత్ర పరిశ్రమకు ఆయనందించిన సేవలకుగాను షారుక్ పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకున్నారు. ఇలాంటి గౌరవాన్ని పొంది చరిత్ర సృష్టించిన మొదటి భారతీయ నటుడిగా షారుక్ ఖాన్ నిలిచారు. సినిమాల విషయానికొస్తే.. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో షారుక్ 'కింగ్'లో నటించనున్నారు.



# శ్రీదేవి జయంతి రోజు శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తన తల్లి, అతిలోకసుందరి శ్రీదేవి 61వ జయంతి సందర్భంగా.. ప్రతి ఏడాది తిరుపతిని సందర్శించే ఆచారాన్ని అనుసరిస్తూ మంగళవారం ఆమె శ్రీవారి దర్శనం చేసుకున్నారు. గతంలో శ్రీదేవి సైతం తిరుమల శ్రీనివాసుడిపై ఉన్న భక్తితో తన ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలకి వచ్చి దర్శనం చేసుకునేవారనే విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె కుమార్తె జాన్వీ కపూర్ ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తన మదర్ అనే కాకుండా.. తనకు వీలునప్పుడల్లా తిరుపతి ఆలయాన్ని జాన్వీ కపూర్ సందర్శిస్తూనే ఉన్నారు. తిరుమల చేరుకున్న జాన్వీ కపూర్ స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత జాన్వీ కపూర్ స్వామివారికి షాష్టాంగ నమస్కారం చేశారు. అచ్చమైన తెలుగమ్మాయిలా పట్టుచీరలో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు జాన్వీ. పక్కనే జాన్వీ స్నేహితుడు, సన్నిహితుడైన శిఖర్ పహారియా కూడా ఉన్నారు. ఇక తన తల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇన్‌స్టాలో ఆమె ఒక పోస్ట్ చేశారు. ఇందులో తిరుపతి మెట్లు, తల్లితో తన చిన్నప్పటి ఫొటో, తాను చీరలో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. హ్యాపీ బర్త్ డే అమ్మా. ఐ లవ్యూ అని జాన్వీ ఈ పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుమల కొండతో పాటు.. తాను చీర కడితే తన తల్లి శ్రీదేవికి చాలా ఇష్టమని జాన్వీ కపూర్ గతంలో పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. జాన్వీ కపూర్ సినిమాల విషయానికి వస్తే.. 'దేవర'సినిమాలో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న జాన్వీకి వరుస అవకాశాలు వరిస్తున్నట్లుగా తెలుస్తోంది. 'దేవర' సినిమా సెట్స్‌పై ఉండగానే.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా ప్రాజెక్ట్‌లో ఆమె సెలక్ట్ అయింది. ఈ మూవీ ఇటీవలే పూజా కార్యక్రమాలను కూడా జరుపుకుంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన ఆమె చేస్తున్న 'దేవర' సినిమా రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ , రామ్ చరణ్ సినిమాలే కాకుండా.. మరో రెండు మూడు ఆఫర్లు కూడా ఆమెకు వచ్చినట్లుగా తెలుస్తోంది. మరో వైపు కోలీవుడ్‌లోనూ ఆమె ఎంట్రీ ఇవ్వబోతున్నట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అవుతున్నాయి.

# ఓటీటీలోకి త్వరలోనే కల్కి 2898 ఏడీ'



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త జోష్ నింపుతోంది. ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్–కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ – కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!